# 9th Meeting of the BIMSTEC Joint Working Group on Counter Terrorism and Transnational Crime

November 26, 2021

## ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాలపై బిమ్స్‌టెక్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ 9వ సమావేశం

నవంబర్ 26, 2021

ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాలపై బిమ్స్‌టెక్ (బహుళ రంగాల సాంకేతిక మరియు ఆర్థిక సహకారానికి సంబంధించి బంగాళాఖాత దేశాల కూటమి) సంబంధించిన జాయింట్ వర్కింగ్ గ్రూప్ (జేడబ్ల్యూసీ-సీటీటీసీ) 9వ సమావేశాన్ని 2021 నవంబర్ 25న భూటాన్ వర్చువల్‌గా నిర్వహించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ఉగ్రవాద నిరోధక విభాగం జాయింట్ సెక్రటరీ శ్రీ మహావీర్ సింఘ్వి నేతృత్వంలోని అంతర్-ఏజెన్సీల భారతీయ ప్రతినిధి బృందం ఈ సమావేశంలో పాల్గొంది. బిమ్స్‌టెక్ సభ్య దేశాలన్నీ (అంటే భూటాన్, భారత్, మయన్మార్, నేపాల్, శ్రీలంక మరియు థాయ్‌లాండ్) ఈ సమావేశంలో పాల్గొన్నాయి.

ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాలపై బిమ్స్‌టెక్ జాయింట్ వర్కింగ్ గ్రూప్‌నకు భారత్ నాయకత్వ దేశంగా వ్యవహరిస్తోంది. అదేవిధంగా (ఎ) నిఘా సమాచార మార్పిడి (బి) న్యాయపరమైన మరియు చట్టాల అమలు (సి) అతివాదం మరియు ఉగ్రవాద నిరోధం (డి) మనీ ల్యాండరింగ్ నిరోధం మరియు ఉగ్రవాదానికి నిధుల కల్పనపై పోరాటం (ఇ) మానవుల అక్రమ రవాణా (ఎఫ్) నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోఫిక్ పదార్థాలు ఇంకా ప్రీకర్సర్ రసాయనాలు... అనే ఆరు ఉప విభాగాలను కూడా భారత్ పర్యవేక్షిస్తోంది.

బిమ్స్‌టెక్ ప్రాంతంలో పుట్టుకొస్తున్న సాంప్రదాయ మరియు సాంప్రదాయేతర భద్రతా ముప్పుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. లష్కర్-ఏ-తాయిబా (ఎల్ఈటీ), జైష్-ఏ-మహమ్మద్ (జేఈఎం), హిజ్బుల్ ముజాహిదీన్ (హెచ్ఎమ్) మొదలైనటు వంటి ఉగ్రవాద గ్రూపుల నుండి ఎదురవుతున్న సీమాంతర ఉగ్రవాద ముప్పులు అలాగే డగ్స్ అక్రమ రవాణా, అక్రమ ఆయుధాల స్మగ్లింగ్ మొదలైనటు వంటి అంతర్జాతీయ సంస్థాగత నేరాల గురించి భారతీయ ప్రతినిధి బృందం హైలైట్ చేసింది. ఈ ప్రాంతంలో ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాల విషయంలో సహకారం అలాగే భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి అనేక అంశాలపై ఈ సమావేశం చర్చించడంతో పాటు సిఫార్సులు చేసింది.

అంతర్జాతీయ ఉగ్రవాదం, అంతర్జాతీయ సంస్థాగత నేరాలు అలాగే డ్రగ్స్ అక్రమ రవాణా విషయంలో పోరాటంలో సహకారంపై బిమ్స్‌టెక్ ఒప్పందం యొక్క అమలుకు సంబంధించి విధివిధానాలను కూడా ఈ సమావేశంలో చర్చించారు. సభ్య దేశాల యొక్క ఆమోదముద్ర తర్వాత ఈ ఒప్పందం 2021 మార్చి 16 నుండి అమల్లోకి వచ్చింది.

ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాలపై బిమ్స్‌టెక్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ (జేడబ్ల్యూజీ-సీటీటీసీ) 10వ సమావేశాన్ని భారత్ 2022లో నిర్వహించనుంది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.